సోమవారం 8 జూన్ 2026
అగ్నిధార

# గురువుల సాక్షిగా మళ్లీ కలిసిన పూర్వ విద్యార్థులు

## మహమ్మదాబాద్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

కాలం మారినా గురు–శిష్య బంధం చిరస్థాయిగా నిలుస్తుందనే విషయాన్ని మహమ్మదాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది. 1988–89, 1989–90 విద్యా సంవత్సరాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత తమ గురువుల సమక్షంలో కలుసుకుని పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రస్థానాన్ని పంచుకున్నారు. ఒకప్పుడు పాఠశాల బెంచీలపై కూర్చొని విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు నేడు విద్య, పోలీస్, ప్రభుత్వ, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తమ శిష్యులు సమాజంలో మంచి స్థాయికి చేరుకోవడం గురువులకు గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలు కూడా విద్యార్థుల విజయానికి కీలకమని సూచించారు. సహపాఠులతో కలిసి గడిపిన మధుర క్షణాలు, ఆటలు, పాటలు, తరగతి గదుల అనుభవాలు, సాంస్కృతిక కార్యక్రమాల జ్ఞాపకాలను పంచుకుంటూ పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆటలు, పాటలు, కవితా పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలతో సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది. పాండు (ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్), సిద్ధు (ఎస్ఐ), అంబర్ సింగ్, నెహ్రూ, కాండియా, వసంత, యశోద తదితరుల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గురువుల పట్ల కృతజ్ఞత, సహపాఠుల మధ్య అనుబంధం, పాఠశాలపై మమకారానికి ఈ సమ్మేళనం ప్రతీకగా నిలిచింది.

## మృతిచెందిన కుటుంబానికి ఆర్థికసహాయం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండలంలోని,గాధిర్యాల్ గ్రామానికి చెందిన టంకరి అంజలయ్య,గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు మృతి చెందాడు విషయం తెలుసుకున్న,స్థానిక ముదిరాజుల సంఘం,సభ్యులు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకి అంతక్రియలకు 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పస్ కేశవులు,పులి అనంతయ్య, జూలపల్లి కేశవులు,గుప అనంతయ్య,ధానమోని కృష్ణయ్య,శ్రీను,హన్మంత్, కొత్తపేట శ్రీనివాసులు,గాజుల తిరుపతయ్య,పాల్గొన్నారు.

## మహిళ గుడిసెకు నిప్పంటించారంటూ ఆరోపణ



**రూ.75 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలి ఫిర్యాదు**
**నిందితుడిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

పాత ప్లాట్ వివాదం ఓ మహిళ గుడిసె దగ్ధానికి దారితీసిన ఘటన కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో చోటుచేసుకుంది. బాధితురాలు చిత్తం రామేశ్వారమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు రామేశ్వారమ్మ తెలిపిన కథనం మేరకు తనకు, తన మరిది చిత్తారి వేణయ్యకు చెరో ప్లాట్ ఉండగా, ఆ స్థలానికి సంబంధించిన వివాదం కొంతకాలంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈనెల 6న రాత్రి ఆమె తన కుమార్తె ఇంటికి వెళ్లిన సమయంలో గుడిసెకు మంటలు అంటుకున్నట్లు సమాచారం అందింది. అక్కడికి చేరుకునే సరికి గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతైందని ఆమె పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో గృహోపకరణాలు, గ్యాస్ సిలిండర్, పెన్షన్ పత్రాలు, రేషన్ కార్డు, ఇతర విలువైన ధ్రువపత్రాలు, నగదు రూ.50 వేలతో పాటు మొత్తం సుమారు రూ.75 వేల విలువైన ఆస్తి కాలిపోయినట్లు బాధితురాలు తెలిపింది. పాత ప్లాట్ వివాదాన్ని మనసులో పెట్టుకుని తన మరిది వేణయ్య ఉద్దేశపూర్వకంగానే గుడిసెకు నిప్పంటించి నష్టం కలిగించాడని రామేశ్వారమ్మ ఆరోపించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అర్ధరాత్రి లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు



**నాకాబందీ, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పాల్గొన్న ఆడీసీపీ భాస్కర్**
**లాడ్జీల్లో బస చేసే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశం**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

ప్రజల భద్రత, నేరాల నియంత్రణ లక్ష్యంగా మంచిర్యాల పట్టణంలో శనివారం అర్ధరాత్రి ఆకస్మిక నాకాబందీ, వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. పట్టణంలోని ఐబీ చౌరస్తా, లక్ష్మీ థియేటర్ ప్రాంతాల్లో ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన డీసీపీ భాస్కర్, రికార్డులను పరిశీలించి గదుల్లో బస చేస్తున్న వారి వివరాలను ధృవీకరించారు. లాడ్జీలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, గుర్తింపు పత్రాలను పరిశీలించాలని యాజమాన్యాలకు సూచించారు. లాడ్జీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని డీసీపీ భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, ఎస్ఐ ఆది మధుసూదన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గాధిర్యాల్ జట్లదే ఆధిపత్యం

### . క్రికెట్ టోర్నీలో తొలి రెండు స్థానాలు కైవసం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

గండీడ్ మండలం మన్సూర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గాధిర్యాల్ గ్రామ జట్లు సత్తా చాటాయి. కొమ్మరి హన్మయ్య, బుచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉత్కంఠభరితంగా సాగగా, గాధిర్యాల్‌కు చెందిన డాక్టర్ బి.ఆర్ యువజన సంఘం జట్టు విజేతగా నిలిచి రూ.15 వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. అదే గ్రామానికి చెందిన మరో జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.10 వేల బహుమతిని కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌కు మండల బీజేపీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగేంద్రమ్మ, సూర్యప్రకాశ్ హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంతోష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ప్రభుకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విజేత జట్లను అభినందించిన అతిథులు గ్రామీణ యువత క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జి. చంద్రయ్య, ఏడుల కేశవులు, రఘు, చెన్నయ్య, బాలయ్య, శంకరయ్యతో పాటు క్రీడాకారులు, యువకులు, క్రీడాభిమానులు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

ఈరోజు మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కర్ పేట్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. స్థానిక గ్రామ దళిత ఉద్యోగులు అందరూ కలిసి విగ్రహాన్ని తీసుకురావడం జరిగింది. స్థానిక పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి సమాజం కోసం నిరంతరం శ్రమించినటువంటి వ్యక్తి అదే విధంగా భారత రాజ్యాంగం రాసి అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన మరియు ఓటు హక్కు కల్పించిన గొప్ప మేధావి అనే కొనియాడారు. ప్రోగ్రాం ఆటపాటలతో ఉపన్యాసాలతో విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండగళ్ల హేమలత పవన్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, చైతన్య యువజన సంఘం అధ్యక్షులు వెంకటయ్య, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ.రాములు, మాజీ ఎంపీపీ శాంతి రాంగ్య, మాజీ ఎంపీపీ కొమిరే లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ఎం. నారాయణ, టిపిసిసి సభ్యులు నరసింహారావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్య నాయక్, పుల్లారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ, పులిందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ర్యాగారి భగవంతు రెడ్డి,మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆశన్న, వెన్న చెడ్ సర్పంచ్ గుర్రాల చెన్నయ్య,అంచన్ పల్లి సర్పంచ్ చెన్నారెడ్డి, లింగాపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కొమిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, వెన్న చెడ్ మాజీ సర్పంచ్ బోయిని గోపాల్,గిరమోని కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఉషన్న, గిరమోని అంజిలయ్య రిటైర్ టీచర్, వెంకన్న గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గోవిందుపల్లి సర్పంచ్ టిక్య నాయక్, చేన్నాయపల్లి సర్పంచ్ దశరత్ నాయక్, మోహన్ నాయక్,కుందేటి కిష్టయ్య,గండీడ్ గ్రామ ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, పగిడ్యాల్ గ్రామ సర్పంచ్ కిష్టయ్య,గండీడ్ మండల సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు రంగారెడ్డిపల్లి వివేకానంద్, వెన్న చెడ్ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గోపాల్, విగ్రహ దాతలు చిట్యాల చంద్రయ్య రిటైర్డ్ ఇంజనీర్, మాలే రమేష్ టీచర్, చిట్యాల చెన్నయ్య టీచర్, సంపల్లి శ్రీనివాస్ టీచర్, సదానందం కండక్టర్, పోలీస్ గోపాల్, పోలీస్ రంగస్వామి, రమేష్ పోలీస్, సాఫ్ట్వేర్ ప్రవీణ్, చిట్యాల కిష్టయ్య, అంతరం బుగ్గయ్య, దానయ్య, కిష్టయ్య, కళాకారులు కిరణ్, బాలయ్య, నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే గొప్ప ధర్మం

**నిరుపేద ముస్లిం యువతి వివాహానికి**
**సమతా ఫౌండేషన్ చేయూత**
**25 కిలోల బియ్యం, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత**



**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

పెద్దపల్లి జిల్లా రామగుండం 33వ డివిజన్లోని అన్నపూర్ణ కాలనీకి చెందిన ఓ నిరుపేద ముస్లిం యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ అండగా నిలిచింది. యువతి పెళ్లి సందర్భంగా 25 కిలోల బియ్యంతో పాటు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్ అందజేశారు. ఈ సందర్భంగా డా. దుర్గం నగేష్ మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఏ కుటుంబం కూడా తమ ఆనంద క్షణాలకు దూరం కాకూడదన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా మానవత్వమే సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని పేర్కొన్నారు. సంపదను కూడబెట్టడం కంటే అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన పుణ్యకార్యమన్నారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వడమే సమతా ఫౌండేషన్ లక్ష్యమని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అడగ్గానే వెంటనే స్పందించి సహాయం అందించిన సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల, నగేష్, మాసూమ్ ఆలీ గార్లకు పెళ్లికూతురు తల్లి ధన్యవాదములు తెలిపారు. అనంతరం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ.. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్, ప్రమీల దంపతులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇప్పటివరకు ఎంతో మంది నిరుపేదల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం వారి సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు నాసా సునీత, గన్న మహేష్, భూస్పాక రామచందర్, బెక్కం నిఖిల్ సాయి, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతికుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి అండగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ పంచాయతీకీ చెందిన టేకురి మల్లేష్ నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి స్పందించి సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన కుటుంబ సభ్యులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

